19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 08 మార్చి 2025 పేజీలు : 8


## ఉమ్మడి జిల్లాలో ఒకే ఒక్కడు.. అందరు కొత్త వారే

### జగిత్యాల ఎస్పీ మినహా మిగితా అధికారులు బదిలీ



**జగిత్యాల ప్రతినిధి, మార్చి 7 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం భారీ ఐపిఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్ సిపి అభిషేక్ మహాంతి, రామగుండం సిపి శ్రీనివాస్, సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్, ఓడిసిపిలను బదిలీ చేయగా, జగిత్యాల జిల్లా ఎస్పీగా విధులు నిర్వ ర్తిస్తున్న అశోక్ కుమార్ ను మాత్రం బదిలీ చేయకుండా యాధవిధిగా కొనసాగిస్తుంది. జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి అశోక్ కుమార్ ప్రజాసంబంధాలు సరిగ్గా ఉండడం, జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు. గణేష్ నవరాత్రి వేడుకలు, దేవి నవరాత్రి ఉత్సవాలు, ఎమ్మెల్సీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు కృషి చేశారు. ఎస్పీ అశోక్ కుమార్ జిల్లాలోని ప్రజాప్రతినిధులు సానుకూలంగా ఉంటూ, నిత్యం ప్రజలతో మమేకమవుతూ వస్తున్నారు. జిల్లాలో తన మార్క్ చూపిస్తూ విధులు నిర్వ ర్తిస్తుండటంతో జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ కు బదిలీ కాలేదని తెలుస్తుంది.

## అవినీతిపై ఏసీబీ ఉక్కుపాదం




- రెండు రోజుల్లో ఏసీబీకి పట్టుబడిన ఇద్దరు అధికారులు
- ఒకరు ఎస్ఐ, మరొకరు మున్సిపల్ కమిషనర్
- ఏసీబీ వరుస దాడులతో అక్రమార్కుల్లో గుబులు









**చురకలు ప్రతినిధి జగిత్యాల , మార్చి 7 :** జగిత్యాల జిల్లాలో వరుసగా రెండు రోజుల్లో ఏసీబీ అధికారులు దాడులు చేసి ఇద్దరు అవినీతి అధికారులను పట్టుకోవడం జిల్లాలో చర్చనీయాంశమైంది. అవినీతిని అరికట్టడానికి అనేక శిక్షలు విధిస్తున్నా అధికారులు, ఉద్యోగుల్లో మార్పులు రావడం లేదు. జిల్లా ఆవిర్భావం తరువాత కొందరు అధికారులు, ఉద్యోగులు ప్రజలను లంచాల కోసం వేధించడమే లక్ష్యంగా పెట్టుకోగా అవినీతి నిరోధకశాఖ ప్రత్యేక దృష్టిసారించింది. జిల్లాలో -2లో

### కరీంనగర్ కా

## నయా కోత్వాల్ గౌస్ ఆలం

**-అభిషేక్ మహంతిని రిలీవ్ చేసిన తెలంగాణ ప్రభుత్వం**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 7:** కరీంనగర్ నూతన సీపీగా గౌస్ ఆలంను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గా పని చేస్తున్న అభిషేక్ మహంతిని తెలంగాణ ప్రభుత్వం రిలీవ్ చేసింది. 2017 ఐపీఎస్ బ్యాచ్కు చెందిన నూతన పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం బిహార్లోని గయాలో జన్మించారు. %××% ముంబైలో మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తిచేశారు. 2017 ఐపీఎస్ బ్యాచ్కు చెందిన గౌస్ ఆలం శిక్షణలో పరేడ్ కమాండర్గా వ్యవహరించి బెస్ట్ ఆల్రౌండర్ అవార్డు సాధించారు. మొట్టమొదటగా ఏటూరునాగారం ఏఎస్పీ గా విధులు నిర్వహించారు. అనంతరం ఖమ్మం ఓఎస్డీగా పనిచేశారు. 2022లో ములుగు ఎస్పీగా పనిచేశారు. 2024 జనవరిలో ఆదిలాబాద్ ఎస్పీగా గా బాధ్యతలు స్వీకరించి.. 2025 మార్చి 7న కరీంనగర్కు బదిలీపై వచ్చారు.

### అధికారిని బెదిరించి

## 1లక్ష 50వేలు టోకరా




- అట్రాసిటీ కేసు పెడతామని బెదిరింపులు
- అక్షరాల ఒక లక్ష యాభై వేలు ఫోన్ పే నగదు రూపంలో ని వసూలు
- మరో రెండు లక్షల వరకు ఇవ్వాల్సిందే లేదంటే నీ అంతు చూస్తాం అని సదరు అధికారికి బెదిరింపులు
- భయభ్రాంతులకు గురై పోలీసులను ఆశ్రయించిన అధికారి
- ఆలస్యంగా వెలుగు వచ్చిన ఘటన

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 7:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాజేశ్వర్ రావు పేట్ గ్రామంలో వరద కాలువ వెంబడి అక్రమంగా మొరం తరలిస్తున్నారన్న సమాచారం మేరకు ఉన్నతాధికారుల ఆదేశాలతో సంఘటనా స్థలానికి సదరు అధికారి చేరుకున్నారు. స్థానికుల తో వివరాలు తెలుసుకొని అక్రమంగా తరలిస్తున్న వ్యక్తి సమాచారం నిమిత్తం ఫిర్యాదుదారుడికి అధికారి ఫోన్ చేయగా, ఆ ఫోన్ చేస్తున్న చిత్రాలనుఓ వ్యక్తి వీడియోలు తీసి ఆ తీసిన వీడియోలతో బెదిరింపులకు గురిచేసి తీసి ఆ అధికారి దగ్గర నుండి మూడు లక్షల రూపాయలు డిమాండ్ చేయగా భయపడిన అధికారి లక్షా 50 వేల వరకుఅందజేయడం -2లో

## నేడు విద్యుత్‌కు అంతరాయం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 7 :** కమాన్ పూర్ మండల పరిధిలోని కమాన్ పూర్ మరియు రొంపికుంట సబ్ స్టేషన్ లలో నెల వారి మరమత్తుల కారణంగా శనివారం ఉదయం 09:00 గంటల నుండి 10:30 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ ఏ ఈ అశోక్ కుమార్ తెలిపారు. అలాగే కమాన్ పూర్ పట్టణంలో ఓవర్ లోడ్ ఉన్నటువంటి విద్యుత్ నియంత్రిక ఏరియాలో నూతనంగా కొత్త విద్యుత్ నియత్రిక ఏర్పాటు చేస్తున్నారు కావున విజయ కుమార్ డాక్టర్ లైన్ ఏరియా మరియు ఎస్ బి ఐ బ్యాంకు మెయిన్ రోడ్ ఏరియాలో మధ్యానం 2 వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నారు. ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

## పదవి లేకున్నా గ్రామానికి సేవ చేస్తాం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 7 :** పదవి లేకుండా గ్రామానికి సేవలు చేస్తాము అని ముస్త్యా ల తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు అన్నారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామం లో గ్రామ తాజా మాజీ సర్పంచ్ మరియు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు రామగిరి లావణ్య పల్లె దవాఖానకు కుర్చీలు అందించడం జరిగింది . ఈకార్యక్రంలో లో. హాస్పటల్ సిబ్బంది ఎమ్ ఎల్ ఎచ్ పి రూప ఏ ఎన్ ఎం స్వరూప గ్రామస్థులు పాల్గొన్నారు.

## ములకలపల్లిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 7 :** కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ముల్కలపల్లిలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయురాలు గుగులోతు సారమ్మ ని మరియు స్కావెంజర్ లక్ష్మి మరియు వంటమనిషి పద్మ ను సన్మానించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాలు నాంపెల్లి రాజ్ కుమార్ మరియు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

### అధికారిని బెదిరించి

## 1లక్ష 50వేలు టోకరా

**మొదటి పేజీ తరువాయి...**జరిగింది. అంతటితో ఆగకుండా మరో 2 లక్షల రూపాయలు ఇవ్వాలని లేకుంటే ఆ అధికారి మీద అట్రాసిటీ కేసు పెడతామంటూ భయభ్రాంతులకు గురి చేసినట్లు బాధితుడి ద్వారా తెలుస్తోంది. పేరున్న ఓ కాంగ్రెస్ యువజన నాయకుడు మధ్యవర్తిగా వ్యవహరించి డీల్ సెటిల్ మెంట్ చేసి లక్షా యాభై వేల రూపాయల డబ్బులు వసూలు చేసినట్లు బాధితుని సమచారం. జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం పోలీసు స్టేషన్ లో ఆ నలుగురి పై కేసు నమోదైనట్లు ఎస్పై అనిల్ తెలిపారు.

# అవినీతిపై ఏసీబీ ఉక్కుపాదం

**మొదటి పేజీ తరువాయి...**కొందరు అధికారులు అవినీతితో ఆర్జించేందుకు ప్రజలను ముప్పు తిప్పలు పెడుతూ లంచం ఇవ్వనిదే పని చేయడం లేదు. ఇలాంటి వారిపై బాధితుల ఫిర్యాదుల మేరకు ఏసిబి అధికారులు సత్వరమే స్పందిస్తూ జిల్లాలో వరుస దాడులు చేస్తున్నారు. నిత్యం ఏసీబీ అధికారులు దాడులు చేస్తుండటంతో అవినీతి అధికారులు, ఉద్యోగుల్లో తీవ్ర అలజడి రేపుతోంది.

**వరుస సంఘటనలు ఇవే.....**

**ఏసీబీకి పట్టుబడిన ధర్మపురి మున్సిపల్ కమిషనర్....**

2025 మార్చి 6న జగిత్యాల జిల్లా ధర్మపురి మున్సిపల్ కమిషనర్ కందుకూరి శ్రీనివాస్ రూ. 20 వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ధర్మపురి మున్సిపల్ లో ఎన్విరామెంటల్ ఇంజనీర్ కు 6 నెలల వేతనం చెల్లింపుకు రూ. 20 వేల లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించడంతో వల పన్ని కమిషనర్ ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

**ఏసీబీకి పట్టుబడిన కోరుట్ల ఎస్ఐ...**

2025 మార్చి 5న కోరుట్ల పోలీస్ స్టేషన్ లో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించడం జిల్లాలో చర్చానియాంశం అయింది. గత నెలలో కోరుట్ల మండలంలోని ఓ మామిడితోటలో పేకాట ఆడుతూ 8 మంది పట్టుబడగా అందులో 7 గురి ఫోన్లు ఎస్ఐ శంకరయ్య తిరిగి ఇవ్వగా మరో వ్యక్తి ఫోన్ ఇవ్వడానికి రూ. 5వేల లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా లంచం ఇస్తుండగా ఎస్ఐ శంకరయ్యను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

**ఏసీబీకి చిక్కిన మెట్ పల్లి సబ్ రిజిస్ట్రార్.....**

2025 జనవరి 15 న జగిత్యాల జిల్లా మెట్ పల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సబ్ రిజిస్ట్రార్ ఆసిఫోద్దీన్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. మెట్ పల్లి పట్టణంలో సాయిరాం కాలనీ లోని 266 గజాల స్థలాన్ని మార్టిగేజ్ చేయడానికి సబ్ రిజిస్ట్రార్ పదివేలు డిమాండ్ చేయగా మొదటి విడతలో బుధవారం రూ. 5 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుపడ్డారు. మెట్ పల్లి సబ్ రిజిస్ట్రార్ అసిఫోద్దీన్, ఔట్ సోర్సింగ్ అటెండర్ బాణోతు రవి కుమార్, డాక్యుమెంట్ రైటర్ అసిస్టెంట్ ఆర్మూర్ రవిని అదుపులోకి తీసుకున్నారు.

**ఏసీబీకి పట్టుబడిన డిప్యూటీ ఫారెస్ట్ రేంజర్....**

2024 డిసెంబర్ 16న జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో ఏసీబి అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మెట్ పల్లి డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ అధికారి హాఫీజోద్దీన్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. పల్లెపు నరేష్ అనే వ్యక్తి వద్ద నుండి రూ. 4500 లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండ్ గా పట్టుకున్నారు. పల్లెపు నరేష్ అనే వ్యక్తి వద్ద మెట్ పల్లి డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ అధికారి హాఫీజోద్దీన్ లంచం డిమాండ్ చేయగా బాధితుడు ఏసీబిని ఆశ్రయించగా సోమవారం ఏసీబీ అధికారులు మెట్ పల్లి డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ అధికారి హాఫీజోద్దీన్ లంచం తీసుకుంటున్న సమయంలో పట్టుకున్నారు.

**పరారీలో రాయికల్ ఎస్ఐ, ఏసీబీకి చిక్కిన మధ్యవర్తి ....**

2024 జూన్ 22న జగిత్యాల జిల్లా రాయికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టుబడగా కేసు లేకుండా వదిలిపెట్టడానికి ఎస్ఐ టి.అజయ్ 50 వేల రూపాయలు డిమాండ్ చేశారు. చివరకు 25 వేల రూపాయలకు డీల్ కుదిరింది. మధ్యవర్తి రాజు ఇసుక ట్రాక్టర్ ఓనర్ వద్ద డబ్బులు తీసుకొని ఎస్ఐకి ఇవ్వడానికి నిర్దేశించిన ప్రదేశానికి రావడంతో ముందుగానే పసిగట్టిన ఎస్సై వారిని తోసేసి పారిపోయాడు. ఈ కేసులో ఎస్ఐ అజయ్ ఏసీబీ అధికారుల కళ్ళు గప్పి పారిపోగా, మధ్యవర్తి రాజు ఏసీబీకి పట్టుబడ్డాడు.

2021 ఫిబ్రవరి 9న జగిత్యాల మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారి బాలానందస్వామి, లైసెన్సుడు ఇంజనీరు నాగరాజు, కాంట్రాక్టు ఉద్యోగి కొండేరి రాములు భవన నిర్మాణదారు అయిన ప్రముఖ డాక్టర్ నుంచి రూ. 95 వేలు లంచం తీసుకుంటుండగా కరీంనగర్ ఏసిబి డిఎస్పీ భద్రయ్య అరెస్టు చేసి కేసు నమోదు చేసి ఏసిబి కోర్టులో హాజరు పరిచారు. జగిత్యాల మున్సిపాలిటీలోని రెవెన్యూ విభాగంలో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతుందని, ఆన్లైన్ పద్ధతిలోనూ అవినీతి దందాలు ఫేక్ రశీదులతో ముటేషన్లు, వసూళ్ల దుర్వినియోగం, ఫీల్డ్ విజిట్ పేరిట అక్రమ వసూళ్లు ఆరోపణలు ఏసిబి అధికారులకు చేరడంతో అదే 13న ఏసిబి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాము ఆధ్వర్యం లో దాడులు చేశారు. రెవెన్యూ విభాగంలో ఆకస్మిక తనిఖీలు చేసి రికార్డులు పరిశీలించారు. ఆరోపణల ఫైళ్లను స్వాధీ నం చేసుకున్నారు. బాధితుల నుంచి వివరాలు సేకరించి రెవెన్యూ ఇన్స్పెక్టర్ అనూప్, బిల్ కలెక్టర్ అనిల్, మేనేజర్ శ్రీనివాసరెడ్డి, కమిషనర్ మారుతి ప్రసాద్ ను వివరించారు. ఆర్ఐ అనూప్, బిల్ కలెక్టర్ అనిల్ ను ఏసిబి అధికారులు రిపోర్టులో మున్సిపల్ ఆర్జెడి వరంగల్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

2021 జూన్ 20న జగిత్యాల టౌన్ పోలీసు స్టేషన్ లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న శివకృష్ణ రూ.30 వేలు లంచం తీసుకొని ఏసిబికి పట్టుబడ్డాడు. జగిత్యాల టౌన్ పోలీసు స్టేషన్ లో నమోదైన అదనపు వరకట్నం వేధింపుల కేసుకు సంబంధించిన వారికి గతంలో పనిచేసిన ఎస్ఐ శంకర్ నాయక్ స్టేషన్ బెయిల్ ఇవ్వగా మళ్లీ అదే కేసుకు సంబంధించి ఎస్ఐ శివకృష్ణ రూ.50 వేలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బెదిరింపులకు పాల్పడ్డాడు. సదరు బాధితులు చేసేదేమీ లేక ఏసిబి అధికారులను ఆశ్రయించారు. ఏసిబి అధికారులు వల పన్ని రూ.30వేలను సదరు బాధితులకు ఇచ్చి పోలీసు స్టేషన్ కు పంపగా ఎస్ఐ చెప్పిన మేరకు బాధితుడు ఆ ఎస్ఐ డ్రైవర్ రవికి రూ.30 వేల లంచం ఇచ్చాడు. వెంటనే ఏసిబి డిఎస్పీ భద్రయ్య ఆధ్వర్యంలో డ్రైవర్ ను అరెస్టు చేశారు. ఆ తరువాత ఎస్ఐని అదుపులోకి తీసుకొని నిందితులను కరీంనగర్ కు తరలించి అదే 18న కరీంనగర్ ఏసిబి కోర్టులో హాజరు పరిచారు. కాగా ఏసిబికి చిక్కిన ఎస్ఐ శివకృష్ణపై బాధితులు ఏకంగా వాట్సప్ గ్రూప్ ను ఏర్పాటు చేయడం గమనార్హం.

22 ఆగస్టు 2019న జిల్లా మత్స్యశాఖాధికారి రాణాప్రతాప్, సీనియర్ అసిస్టెంట్ నూరొద్దిన్ లు మెట్ పల్లి మండలం జగ్గా సాగర్ కు చెందిన మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు ఎల్ల రవీందర్ కు కొత్త సభ్యత్వం ఇచ్చేందుకు రూ.60 వేలు డిమాండ్ చేశారు. బాధితులు లంచం ఇస్తుండగా కరీంనగర్ ప్రాంతీయ ఏసిబి డిఎస్పీ భద్రయ్య తన సిబ్బందితో దాడి చేసి మత్స్యశాఖ అధికారులపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి ఏసిబి కోర్టులో హాజరు పరిచారు.

**ఏసీబీ దాడులతో అక్రమార్కుల్లో గుబులు....**

ఏసిబి వరుస దాడుల నేపథ్యంలో జగిత్యాల మున్సిపల్ ఉద్యోగులు, అధికారులతో పాటు ఇతర శాఖల ఉద్యోగులు, అధికారులు, పోలీసులు జంకుతున్నారు. ఆరోపణలున్న కొందరు ఉద్యోగులు, అధికారులు వివిధ కారణాలతో సెలవులు పెట్టాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు బల్దియాల్లో ఉద్యోగులు, అధికారుల అవినీతిపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరు అధికారులపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించాలని బాధితులు కోరుతున్నారు.

# ఎల్ఆర్ఎస్ పై ప్రజలకు అవగాహనా కల్పించాలి

**-మార్చి 31లోగా ఎల్ఆర్ఎస్ కు దరఖాస్తు చేసుకోవాలి**

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 7:** ఎల్ఆర్ఎస్ పై ప్రజలకు అవగాహనా కల్పించాలని, మార్చి 31లోగా ఎల్ఆర్ఎస్ కు దరఖాస్తు చేసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్,ఎంపీడీవో, ఎంపీఓ,సబ్ రిజిస్టర్ అధికారులు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా మండల వారిగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల వివరాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్ని దరఖాస్తులు చేస్తారు మండల వారిగా ఆరా తీశారు. కచ్చితంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల లబ్ధిదారులు క్రమబద్దీకరణ పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల లే అవుట్ క్రమబద్దీకరణ పైన పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు.ఎల్ఆర్ఎస్ పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లకు ఎంపీడీవో ,ఎంపీవోలు ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల చేసుకుంటే 25 శాతం తగ్గింపు వర్తిస్తుందని, దీనిని సామాన్య ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అధికారులకు ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లకు కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ నెల 31 వరకు చివరి రోజు కావున ఎక్కువ మొత్తంలో దరఖాస్తుల చేపట్టాలన్నారు. ఎల్1 ఎల్ 2 ఎల్ 3 రెవిన్యూ ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.లే అవుట్ క్రమబద్దీకరణ అనేది ప్రభుత్వం సామాన్య ప్రజలకు భారం తగ్గించాలనే ఉద్దేశంతో ఎల్ఆర్ఎస్ రాయితీ ఇచ్చిందన్నారు.

# మహిళలే ఆదర్శ సమాజానికి మార్గనిర్దేశకులు

**-ముందస్తు మహిళా దినోత్సవంలో ఎచ్ ఎం. నీలం సంపత్ కుమార్**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 7 :** మహిళలే ఆదర్శ సమాజానికి మార్గనిర్దేశకులని ప్రధానోపాధ్యా యులు నీలం సంపత్ కుమార్ స్పష్టం చేశారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పాశిగామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ముందస్తుగా ప్రపంచ మహిళా దినోత్సవాన్ని జరుపు కొన్నారు. సావిత్రిబాయి పూలే, జిజియా భాయ్, రమాబాయి అంబేద్కర్, కస్తూరిబా గాంధీ, ఝాన్సీ లక్ష్మీబాయిల నుండి సునీత విలియమ్స్ లాంటి నేటి తరం మహిళ వరకు అన్నిరంగా ల్లో ఆకాశమే హద్దుగాముందుకు నడుస్తున్న మహిళలు ప్రతి ఒక్క రికి ఆదర్శమని,వీరిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి రంగంలో మహిళ లు ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు.నేటి సమాజం లో తమ పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు తల్లులే మార్గ నిర్దేశకులు కావాలని కోరారు.ఈ సందర్భంగా 1977 నుండి యు ఎన్ ఓ అధికారికంగా నిర్వహిస్తున్న మహిళా దినోత్సవం ప్రాధాన్యతను విద్యార్థుల తల్లు లకు వివరించారు.అదేవిధంగా భారతదేశం లో మొదటిసారిగా అనసూయ సారాభాయ్ టెక్స్ టైల్ లేబర్ అసోసియేషన్ పేరుతో 1920లో కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసి మహిళల హక్కు లు, కనీస వేతనం,పనిచేసే చోట కల్పించాల్సిన మౌలిక వసతుల కల్పన కోసం పోరాటం చేసిన విషయాన్ని మహిళలకు వివరించారు.పాఠశాలలో చదువుతున్న ఐదవతరగతివిద్యార్థుల యొక్క తల్లులను, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ ను,అంగన్వాడి ఉపాధ్యాయురాలు,గ్రామ ఆశాకార్య కర్తను,పాఠశాలకు రెండు ఫ్యాన్లు వితరణచేసినఎంబడిరజిత,మధ్యాహ్నభోజననిర్వాహకురాలు రామక్క ను మహిళాదినోత్సవం పురస్కరించుకొని ఘనంగాపాఠ శాలలో సన్మానించారు.ఈ కార్య క్రమంలో ఏఏపిసిచైర్మన్ మంజుల, ఉపాధ్యాయులు మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే వెంకటరమణ సేవలు మరువలేనివి



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 7 :** మాజీ ఎమ్మెల్యే తుమ్మల వెంకటరమణ దాము జయంతి పురస్కరించుకొని వారి స్వగృహంలో ఆయన మాజీ ఎమ్మెల్యే దాము చిత్రపటానికి బీజేపీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు మాట్లాడుతూ దాము ఎమ్మెల్యే ఉండగా ప్రతి గ్రామంలో మంచినీటి సౌకర్యం రోడ్డు సౌకర్యం బస్సు సౌకర్యం కల్పించారని, బాదంకుర్తి బ్రిడ్జి వారి కృషితో మంజూరు అయిందని, నియోజకవర్గానికి మంచి పేరుతో పాటు అభివృద్ధి కూడా చేశారని ఆయనను నియోజకవర్గ ప్రజలు మరువలేరని ఆయన లేని లోటు మరువలేన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు, నియోజకవర్గ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, గుంటుక సదాశివ్ ,రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ నెంబర్ ఇల్లెందుల కృష్ణమాచారి ,గడ్డం రాజిరెడ్డి , అంబల్ల జగన్ ,ఆర్కే గణేష్ ,కొండేపు శ్రీనివాస్,కలాల రాజిరెడ్డి,సుతారి లింగారెడ్డి,తోకల సత్యనారాయణ, వేముల రవీందర్ ,శ్రీకర్ గౌడ్, గుంటుక రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు

# అన్ని రంగాల్లో ప్రావీణ్యం సాధించాలి



**-జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్**

**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 7 :** మహిళలు అన్ని రంగాల్లో ప్రావీణ్యం సాధించి తమకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకోవాలని జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ధన్వంతరి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజునే కాకుండా ప్రతీ రోజు మహిళలు వారి అభివృద్ధిని గుర్తు చేసుకోవాలన్నారు. మహిళలు తలుచుకుంటే కానిదేది లేదని, ప్రతీ మహిళ సమాజాన్ని నడిపించే శక్తిగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# సింగిరెడ్డిపల్లిలో ఉచిత వైద్య శిబిరం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 7 :** సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా వకిల్ పల్లి గనికి సంబంధించి జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోని రేమేడియేషన్ మేషర్స్ క్రింద వైద్య శిభిరాలను ఏర్పాటు చేయడంలో బాగంగా సింగిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యలయం వద్ద ఆర్జీ-2 ఏరియా సింగరేణి యాజమాన్యం ఆద్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య ఆదేశానుసారం ఎస్ఓ టు జీఎం ఏం.రాముడు ముఖ్య అతిదిగా హాజరై వైద్య శిభిరాన్ని ప్రారంభించారు. ప్రతిమనిషికి డబ్బు సంపాదన కంటే ఆరోగ్యకరమైన జీవితం ఎంతో ముఖ్యమని ఎస్ఓ టు జీఎం ఏం.రాముడు అన్నారు. సింగరేణి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకత కాకుండా పరిసర ప్రభావిత గ్రామాల మౌలిక వసతుల కోసం సింగరేణి సంస్థ ఎప్పుడు సామాజిక భాద్యతగా ముందుంతుందని, అందులో బాగంగానే ఉచిత వైద్య శిభిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, సింగిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు ఈ ఉచిత వైద్య శిభిరాన్ని వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, మెడికల్ సూపరింటెండెంట్ డా.. మహిపాల్, పర్యావరణ అధికారులు సురేష్ బాబు, వేణుకుమార్, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, డివైపిఎం వేణుగోపాల్, డా.ప్రశాంత్, సింగిరెడ్డిపల్లి పంచాయతీ సెక్రెటరీ నజ్మా మరియు ప్యారా మెడికల్ సిబ్బంది, సింగిరెడ్డిపల్లి గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే దాము సేవలు మరువలేనివి



**చురకలు విలేకరి, మెట్‌పల్లి, మార్చి 7 :** కోరుట్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తుమ్మల దాము 63వ జయంతి సందర్భంగా శుక్రవారం మెట్ పల్లి మండలంలోని ఆత్మకూర్ గ్రామస్తులు గ్రామ పంచాయతీ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.దాము ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తమ గ్రామానికి ఎన్నో సేవలను అందించారని కొనియాడారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాల్లో కాటిపల్లీ సురేష్,చుక్క సాగర్,కుంట సాయిరెడ్డి,మొండి మురళీ,నేరెళ్ళ లక్ష్మణ్,మొండి భూమేశ్,వడ్లకొండ రాజేష్,సజ్జనపు నరేష్,దాత్రిక లక్ష్మణ్,ప్రసాద్, కళ్యాణ్,రాహుల్,తదితరులు ఉన్నారు.

## విప్ అడ్లూరికి బ్రహ్మోత్సవాల ఆహ్వానం



**చురకలు విలేకరి, ధర్మపురి, మార్చి 7 :** ధర్మపురి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ను శుక్రవారం ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు శుక్రవారం ఆలయ అధికారులు వేదపండితులు, అర్చకులు అందజేశారు.ఆలయ కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్,ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్,ఆలయ ఉప ప్రధాన అర్చకులు నెరేళ్ల శ్రీనివాసచారి,ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాస్, ఆలయ సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఇంచార్జి కమిషనర్‌గా శ్రీనివాస్ రెడ్డి



**చురకలు విలేకరి, ధర్మపురి, మార్చి 7 :** ధర్మపురి మున్సిపల్ కమిషనర్ గా శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ కమిషనర్ గా పనిచేసిన శ్రీనివాస్ గురువారం ఏసీబీ వలలో చిక్కారు. ఆయన స్థానంలో పెగడపల్లి ఎంపీడీవో శ్రీనివాసరెడ్డిని కమీషనర్ గా ఇంచార్జి బాధ్యతలు అప్పగించగా శుక్రవారం శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.

## ఇసుక డంపుల సీజ్



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 7 :** మెట్ పల్లి మండలంలోని జగ్గసాగర్ గ్రామ శివారులో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులను జిల్లా టాస్క్ ఫోర్స్ టీమ్ వారు సీజ్ చేశారు.జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆధ్వర్యంలో అక్రమ ఇసుక రవాణా కట్టడి కోసం ఏర్పాటు చేసిన స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీమ్ ద్వారా శుక్రవారం గ్రామ శివారులో అక్రమంగా నిల్వ చేసిన సుమారు 10 ఇసుక డంపులను సీజ్ చేశారు. ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక రవాణా గానీ ఇసుక నిల్వ చేయకుడదాని అక్రమ ఇసుక రవాణా చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులు హెచ్చరించారు.

బ్రహ్మోత్సవాలకు

# శ్రీ నాగపల్లి లక్ష్మి నారసింహాలయం ముస్తాబు

**-5 రోజులపాటు జాతర ఉత్సవాలు**





**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 7 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట సమీపంలో గుట్టపై స్వయంభూ గా వెలసి భక్తులకు కొంగుబంగా రంగా నిలిచి అశేష భక్త జనుల పూజాలు అందుకొంటున్న శ్రీ నాగపల్లి లక్ష్మి నారసింహుడి ఆలయం ప్రతియేడు లాగే ఈ నెల10 నుండి14 వరకు అంగ రంగ వైభవంగా నిర్వహించే బ్రహ్మోత్సవాలకు ముస్తాబౌతుంది.ఆలయ కమిటీ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా అన్నిఏర్పాట్లు చేస్తు న్నారు. మార్చి 4 న ఉదయం ప్రత్యేక పూజాలతో ప్రారంభం కాగా సాయంత్రం 6 గంటలకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణం నిర్వహించనున్నారు. 11న,అశ్వ వాహనోత్సవం,12న,ప్రత్యేక పూ జలు, 13న,గిరిప్రదక్షణ, 14న, స్వామి రాథోత్సవం,జాతరోత్సవం, జరుపనున్నారు. బ్రహ్మోత్స వాల్లో మార్చి10 సోమవారం నుండి 14 శుక్రవారం వరకు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం అభి షేకం,హోమం శ్రీత్రిదండిశ్రీమన్నా రాయణ రామానుజ చిన్నజీయ ర్ స్వామి మంగళశాసనమల తో ఉ.వే, జగన్నాథంవిష్ణువర్ధనాచార్యులచే వైభవంగానిర్వహిస్తారు. అయిదు రోజులపాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాల్లో స్థానిక మండల ప్రజలే కాకుండా, సుదూరప్రాంతాల నుండి అధికసంఖ్యలో భక్తులు పాల్గొననున్నారు.రాష్ట్ర రహదా రికి సమీపంలో కిషన్ రావుపేట శివారు గుట్ట పై దొనెలో స్వయం భూ గా వెలిసిన అత్యంత పురాతనమైన నరసింహ క్షేత్రాల్లో ఈ నాగపల్లి లక్ష్మి నారసింహునికి భక్తుల కోర్కెలు తీర్చే స్వామిగా పేరుంది.జాతర సమయం లోనే కాకుండా ప్రతినిత్యం స్వామికి మొక్కులు తీర్చుకోవడానికి భక్త జనం వస్తుంటారు.భక్తుల ఆదరణ,దాతలసహకారంతోఆలయం దినదినాభివృద్ధి చెందుతుంది. గుట్టపై ఆలయ అభివృద్ది తోపా టు,గుట్ట క్రిందకళ్యాణమండపం, వంట, భోజనశాలలు,మంచినీటి సౌకర్యం, రహదారి నిర్మాణం తదితర అభివృద్ధి పనులను ఆలయకమిటీచేపట్టింది.జాతర ఉత్సవాల్లోభాగంగా, ఆలయాని కి రంగులద్ది, భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్ళు, మంచినీటి, అన్నప్రసాద వితరణ,అన్నిఏర్పాట్లు ఆలయం కమిటీ ఆధ్వర్యంలో చేపట్టారు. బ్రహ్మోత్సవాలు విజవంతం చేయడానికి ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేస్తుంది.



## గోదావరిలో గుర్తు తెలియని మృతదేహం



**చురకలు విలేకరి, ధర్మపురి, మార్చి 7 :** ధర్మపురి మండలంలోని రాయపట్నం గ్రామం వద్ద గోదావరి నదిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం శుక్రవారం లభ్యమైంది. ధర్మపురి ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గోదావరిలో మృతదేహం తేలుతుందని స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు అక్కడికి వెళ్లి పరిశీలించగా మృతుడి వయసు 35 నుంచి 40 ఏళ్లు ఉంటుందని పేర్కొన్నారు. ఆ శవం ఎవరిది, నదిలోకి ఎలా వచ్చింది, ప్రమాదవశాత్తు పడ్డాడా లేదా ఆత్మహత్య చేసుకున్నాడా అనే విషయాన్ని ఆరా తీస్తున్నామని ఎస్సై పేర్కొన్నారు. చనిపోయిన వ్యక్తి ఎవరనేది తెలిస్తేనే అన్ని విషయాలు తెలుస్తాయన్నారు. మృతుడి వివరాలు తెలిసిన వారు 8712656824 నెంబర్ కు కాల్ చేయాలని ఎస్సై ఉదయ్ కోరారు.

## పిఆర్టియూఎస్ కార్యవర్గ నియామకం



**చురకలు విలేకరి, ఎండపల్లి, మార్చి 7 :** పిఆర్టియుటిఎస్ జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎండపల్లి మండలం ఎంపీపీఎస్ పడకల్ లో ఎస్జిటిగా విధులు నిర్వహిస్తున్న మామిడి సంతోష్, జగిత్యాల జిల్లా కార్యదర్శులుగా బైరిశెట్టి ధర్మేందర్, ఎంపీపీఎస్ ముంజంపల్లి, రామోజి సంతోష్, ఎంపీపీఎస్ సూరారం ను, ఎండపల్లి మండల ఆర్గనైజింగ్ కార్యదర్శిగా దెందుకూరి జగన్నాథరావు, ఎంపీపీఎస్ కొత్తపేట ను నియమించినట్లు పిఆర్టియుటిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోయినిపల్లి ఆనంద రావు ,యాళ్ల. అమర్ నాథ్ రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనం నియమితులైన వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.తమను నియమించిన జగిత్యాల జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులకు, ఎన్నికకు సహకరించిన మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నిమ్మ. రవి జోగం శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. వీరి నియామకం పట్ల పలువురు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# వేతనాలు ఇవ్వాలని సమ్మె చేస్తున్న కెఎంసి కార్మికులు

**- సమ్మె శిబిరాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్**



**చురకలు ప్రతినిధి,హనుమకొండ మార్చి 07 :** కాకతీయ వైద్య కళాశాల ఉమెన్స్ అండ్ మెన్స్ హాస్టళ్లలో పనిచేస్తున్న కార్మికులకు గత 8 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని ఈరోజు కాకతీయ వైద్య కళాశాల మెయిన్ గేట్ ముందు తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాదా నాయక్ మాట్లాడుతూ.. ఎనిమిది నెలల పెండింగ్ వేతనాల కోసం గతంలో వివిధ రూపాల్లో ఆందోళన, పోరాటాలు, జిల్లా,రాష్ట్ర స్థాయి అధికారులకు వినతి పత్రాలు సమర్పించిన కూడ పెండింగ్ వేతనాలు చెల్లించి, అధికారులకు ముందస్తుగా సమ్మె నోటీస్ ఇచ్చి ఈరోజు సమ్మె ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు, ఎనిమిది నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉండడం వలన కుటుంబాలను పోషించడం కోసం ఆత్మాభిమానాన్ని చంపుకొని అప్పులు చేద్దామన్న ఇచ్చేవారు లేక దుర్భర జీవితాలను అనుభవిస్తూ రెగ్యులర్ గా విధులకు హాజరవుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే జోక్యం చేసుకొని ఎనిమిది నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని, లేనియెడల అన్ని ఉద్యోగ,ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్,ప్రజా సంఘాలను కలుపుకొని సమ్మెను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.

**సమ్మె శిబిరాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్**

సమ్మె శిబిరాన్ని హన్మకొండ జిల్లా కలెక్టర్ మేడం గారు సందర్శించి మీ పెండింగ్ వేతనాలు చెల్లించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం కార్మికులందరి అభిప్రాయం మేరకు ప్రభుత్వం పెండింగ్ వేతనాలు విడుదల చేసే వరకు సమ్మెను కొనసాగించాలని నిర్ణయించుకున్నారు.ఈ సమ్మెలో యూనియన్ గౌరవాధ్యక్షులు జే సుధాకర్, అల్లం రమేష్,ప్రశాంత్, రాజకుమారి,రాము,కోమల, బరుపాటి యాకయ్య, ప్రకాష్,కవిత,బాబు,ఆరిఫా సుమంత్,రషీదా తదితరులు పాల్గొన్నారు.



## పోలేరమ్మ ఆలయంలో కుంకుమ పూజ



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 7 :** మెట్ పల్లి పట్టణంలోని శ్రీ పోలేరమ్మ ఆలయంలో ఆస్థాన పండితులు దైవజ్ఞ రామకృష్ణ ఆచార్యులు ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ మహిళ కమిటీ సభ్యులచే శుక్రవారం కుంకుమ పూజ ఘనంగా నిర్వహించారు. ఈ కుంకుమ పూజ కార్యక్రమం ప్రతి శుక్రవారం నిర్వహిస్తామని ఆలయ పూజారి రామకృష్ణ తెలిపారు. కుంకుమ పూజలో పాల్గొనే వారు ఆలయ పండితులు రామకృష్ణ ఫోన్ నెంబర్ 8099662685 కు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వంగల రమ్య, కోటగిరి లావణ్య, గాలిపెల్లి దివ్యవాణి, ఉప్పుల రూప, కత్తురోజు లత, కడార్ల లావణ్య, తునికి వైష్ణవి, ముమ్మాడి కళ్యాణి, సజ్జనపు లక్ష్మి, తిప్పవరపు అరుణ, తిప్పవరపు రజిత తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న విలేకరులు





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 07 :** ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ శివారులో మతస్థిమితం లేకుండా తిరుగుతూ ఓ వృద్ధాలు రోడ్డు మధ్యలో పడుకుంది అటుగా వెళుతున్న బుర్కా బాబ్జి ( నమస్తే తెలంగాణ ), చంద్రమోహన్ రెడ్డి (ఆంధ్రప్రభ ),కి కంట పడింది మానవతా దృపదంతో తనను రోడ్డుపై నుండి లేపి పక్కన ఉన్న ఓ ఇంటి ఆవరణలో కూర్చోబెట్టారు ఆకలి అవుతుందని అడగడంతో వెంటనే వెంకటాపూర్ లోని హోటల్ నుంచి టిఫిన్ తీసుకువచ్చితన ఆకలిని తీర్చారు. అప్పటికే రోడ్డుపై వందల మంది వెళు_న్న ఎవరు కూడా పట్టించు కోకుండా వెళ్తున్నారు.అందరిలా చూసి వెళ్లకుండా తన ప్రాణాలను కాపాడిన విలేకరులను పలువురు అభినందించారు.

# ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను పెంచాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 7 :** ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను పెంచాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని వైద్య అధికారులు ,ఆశా వర్కర్లు, ఏఎన్ఎం తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా మండల వారిగా సబ్ సెంటర్ పిహెచ్ సెంటర్ల ప్రస్తవల సంఖ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ



సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో గర్భిణీ మహిళలకు ఫస్ట్ ,సెకండ్ ఎన్సిడి సబ్ సెంటర్ లోనే అందించాలని డెలివరీకి సిద్ధంగా ఉన్న వారిని గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రికి డెలివరీకి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.ప్రభుత్వ ఆస్పత్రులు అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయనే క్షేత్రస్థాయిలో ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని వైద్య అధికారులకు తెలిపారు. నాన్ కమ్యూనికేబుల్ డిసీసెస్ ఉన్న వారిని మార్చి నెల ఆఖరి వరకు పూర్తిగా గుర్తించి వైద్యం అందించాలని, షుగర్ పేషెంట్లను మానేటరింగ్ చేసి వారికి కావాల్సిన వైద్యం, మందులు అందించాలని అన్నారు.టీబీ పరీక్షలకు సంబంధించి ప్రణాళికను ప్రకారం చేసుకోవాలన్నారు. రానున్న వేసవికాలం నేపథ్యంలో అన్ని సబ్ సెంటర్ పిహెచ్ సెంటర్ల లో ఓఆర్ఎస్ ప్యాకెట్ ,ద్రావణాలు అందుబాటులో ఉంచుకోవాలని ఉపాధి హామీ పనులను ఇతర రతర పనులకు వెళ్లి వారికి ఉదయం పూట వెళ్లాలని అవగాహన కల్పించాలని అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ ప్రమోద్ ,డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీనివాస్, ఆర్ఎంఓ, డాక్టర్లు ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌ని అవమానిస్తే యావత్ సమాజాన్ని అవమానించినట్లే

**- దావ వసంత సురేష్**

**చురకలు విలేఖరి,జగిత్యాల, మార్చి, 07 :** జగిత్యాల జిల్లా, సారంగాపూర్ మండలం, నాగునూర్ గ్రామంలో కొందరు వ్యక్తులు డా. బి. ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించేలా చెప్పుల దండ వేసి అవహేళన చేసిన సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ...ఈ చర్య దేశాన్ని, యావత్ సమాజాన్ని అవమానించడమే. ఇది కేవలంవిగ్రహానికే కాదు, అంబేద్కర్ సిద్ధాంతాలకు,రాజ్యాంగానికి, సమానత్వ స్వరూపానికి తీవ్ర దుర్మార్గమైన దాడి. కావున, పోలీసు అధికారులు వెంటనే స్పందించి నిందితుల పై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తెలు రాజు ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి సీనియర్ నాయకులు మాజీ ప్యాక్స్ చైర్మన్ సాగి సత్యం రావు నాయకులు గంగారెడ్డి మదన్ శంకర్ బద్రి గంగాధర్ మధు లక్ష్మన్ పరమేష్ రాజా నర్సు శంకర్ బహుజన బిడ్డలు మహిళా తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువులు మత్తడి దూకిన ఘనత కేసీఆర్‌ది

**-కాంగ్రెస్ ప్రభుత్వంలో పూర్తిగా ఎండిపోయిన చెరువులు**

**చురకలు విలేఖరి,జగిత్యాల, మార్చి, 07 :** ఈరోజు జగిత్యాల రూరల్ మండలం వంజేరపల్లె గ్రామంలో నీ పూర్తిగా ఎండిపోయిన ఉప్పు కుంట చెరువు ను నాయకులు మరియు రైతులతో కలిసి సందర్శించిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కెసిఆర్ ప్రభుత్వంలో



మండుటెండల్లో కూడా మత్తడు దూకి చివరి ఆయకట్టు వరకు నిరంధించిన ఘనత కేసీఆర్ కి చెందిందని అన్నారు. చెరువు పూర్తిగా ఎండిపోవడం వల్ల దాదాపు 200 ఎకరాల పొలాలు పొట్ట దశల్లోనే ఎండిపోతున్నాయని, వెంటనే పొలాలకు నిరంధించాలని సంబంధిత అధికారులకు ఫోన్లో మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి పంట పొలాలకు నిరందించాలని రైతన్నల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పశువులు తాగడానికి కూడా కనీసం నీళ్లు లేవని గొర్ల కాపర్లు తమ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు ఆనంద రావు నాయకులు కమలాకర్ రావు రావి,రాజు,తిరుపతి మహేష్ గంగారెడ్డి శంకర్ సురేష్ హరీష్ యాదవ్ సంఘ అధ్యక్షుడు ధర్మయ్య రైతులు నాయకులు పాల్గొన్నారు.

# జీవిత బీమాపై ప్రజలకు వివరించాలి

**-ఈడి శ్రీనివాసరెడ్డి**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 7 :** జీవిత బీమా పై ప్రతి ఒక్కరికి వివరించాలి అని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ మేరకు నూతనంగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో సేల్స్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జబ్బార్ ఖాన్ ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ఎన్నో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని దీంతో ఆ కుటుంబం నష్టాల్లో కూరుకుపోతుంది అన్నారు. అలాగే జీవిత బీమా ఉంటే వారి కుటుంబానికి ఎంతో ధీమాగా ఉంటుందని అటువంటి అప్పుడు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి వారితో భీమా చేయించాలని అన్నారు. చాలామంది బీమా లేకపోవడంతో వారి కుటుంబాలు ఆర్థికంగా దెబ్బ తింటున్నాయని అదే భీమా ఉంటే వారి జీవితంలో ఒక వెలుగు వస్తుందని



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ వరంగల్ ఉమ్మడి జిల్లాల ఏజి ఎం అట్లా సురేష్, డివిజనల్ మేనేజర్ ఏ వెంకటరాజం, బ్రాంచ్ మేనేజర్ మల్లెత్తుల శ్రీనివాస్ యాదవ్ పలువురు పాల్గొన్నారు.

## దుండగులను కఠినంగా శిక్షించాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 7 :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నాగునూర్ గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబెద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని జిల్లా ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మనిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు దూమాల రాజ్ కుమార్ అన్నారు. శుక్రవారం తహసీల్ చౌరస్తా వద్ద దళిత సంఘాల నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మనిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు దూమాల రాజ్ కుమార్ మాట్లాడుతూ ఈ సంఘటన దేశాన్ని, యావత్ సమాజన్ని అవమానించడమే వెంటనే పోలీసులు స్పందించి నిందితులను గుర్తించి అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ప్రభుత్వ విప్ అడ్లూరి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 7 :** ధర్మపురి నియోజకవర్గంలోని ధర్మారం మండల వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కందుల కొనుగో లుకేంద్రాన్ని ప్రభుత్వ విప్,ఎమ్మె ల్యే అడ్లూరి లక్ష్మన్ కుమార్ శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రైతులకు ఎలాంటి అసౌక ర్యం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని,రైతులు కేవలం వరి మాత్రమే కాకుండా ఇతర పంటల సాగు వైపు కూడా దృష్టి సారించాలని,కొనుగోళ్ల విషయంలో ఎటువంటి సమస్య ఉన్న తనదృష్టికి తీసుకురావాల ని సూచించారు. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## ధర్మారంలో ధర్బార్ కేఫ్ ప్రారంభించిన విప్ అడ్లూరి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 7 :** ధర్మపురి నియోజకవర్గం లోని ధర్మారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన దర్బార్ కేఫ్ ను శుక్రవారం ప్రభుత్వ



విప్,ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. యాజమాన్యానికి శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా యాజమాన్యం నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొని శుభాకాంక్షలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేలా

# పక్కా కార్యాచరణ అమలు చేయాలి

-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
-యువతకు అవసరమైన నైపుణ్య శిక్షణలు అందజేయాలి
-వివిధ రిక్రూట్మెంట్ బోర్డుల ద్వారా జరిగే భర్తి వివరాలను యువతకు అందించాలి
-జిల్లా స్థాయి స్కిల్ కమిటీ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 07 :** నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేలా పక్కా కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి స్కిల్ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ,లి జిల్లాలో కలెక్టర్ చైర్మన్ గా 16 మంది సభ్యులతో జిల్లా స్థాయి స్కిల్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి లభించేందుకు అవసరమైన నైపుణ్యత, శిక్షణ అందించేందుకు జిల్లా స్థాయి స్కిల్ కమిటీ పని చేస్తుందని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 20% జనాభా తయారీ, సర్వీస్ సెక్టార్ లో ఉపాధి పొందుతున్నారని తెలిపారు. చిన్న పరిశ్రమల స్థాపన, స్టార్ట్ అప్ కల్చర్, స్టాండప్ ఇండియా స్టార్ట్ అప్ ఇండియా వంటి వాటి పై అవగాహన కల్పన కార్యక్రమాలను జిల్లాస్థాయి స్కిల్ కమిటీ ద్వారా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.ఉపాధి అవకాశాలు సృష్టించేలా యువతను తయారు చేయాలని అన్నారు.ఇండియన్ ఎయిర్ ఫోర్స్, కేంద్ర ప్రభుత్వ రంగం,ఆర్మీ, బ్యాంకు రిక్రూట్మెంట్ సంబంధించి వివరాలను ఎప్పటికప్పుడు యువతకు తెలియజేస్తూ వారు ఉపాధి అవకాశాలు పొందేలా అవసరమైన శిక్షణ అందించేందుకు కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం, మున్సిపల్ భవనంలో ఆర్మీ నేవీ సంబంధించి ఉద్యోగాల భర్తీ వివరాలు నోటీసు బోర్డు లలో ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో ఎలక్ట్రీషియన్ కొరత కూడా ఉందని, ఈ రంగంలో కూడా శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.భవన నిర్మాణ పనులకు సంబంధించి న్యాక్ ద్వారా శిక్షణ అందించాలని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ యూనివర్సిటీ ద్వారా గార్డెనింగ్, హార్టికల్చర్ లో శిక్షణ అందించాలని అన్నారు. దేశంలోనే పెద్ద కంపెనీల యొక్క ప్రస్తుత డిమాండ్ ప్రకారం మన యువతకు నైపుణ్యత ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు.టీ వర్క్స్ తో సమన్వయం చేసుకుంటూ యువతుకు అవసరమైన అవకాశాలు అందులో చూడాలని కలెక్టర్ తెలిపారు. టాటా వంటి సంస్థలతో సమన్వయం చేసుకుంటూ వర్క్ షాప్ లను ఏర్పాటు చేయాలని అన్నారు.ప్రధానమంత్రి సూర్య రష్మీ యోజన పథకం స్వశక్తి మహిళా సంఘాలు, మెప్మా సంఘాలు ఏర్పాటు చేసుకునేలా చర్యలు చేపట్టాలని, వీరికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. సోలార్ ప్యానల్స్ తయారి డిజైన్ వంటి వివిధ రకాల అవకాశాలను యువతకు అందేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాది కల్పనాధికారి రాఘవేందర్, డి.ఆర్. డి.ఓ. శేషాద్రి, జీ.ఎం. డి.ఐ.సి. హన్మంతు, డి.ఏ.ఓ. అఫ్జలి బేగం, ఎల్.డి.ఎం మల్లికార్జున్ , ఎస్టి , బి.సి సంక్షేమ అధికారులు, జనార్దన్, రాజమనోహర్, లేబర్ అధికారి, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా మేలుకో - ప్రపంచాన్ని ఏలుకో

-న్యాయమూర్తి శ్రీమతి స్వప్నా రాణి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 7 :** ఓ మహిళా మేలుకో ప్రపంచాన్ని ఏలుకో అని పెద్దపల్లి న్యాయమూర్తి స్వప్న రాణి అన్నారు. మహిళా దినోత్సవ పోస్టర్ను తూము రవీందర్ పటేల్, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మరియు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల కార్యాచరణ కమిటీ కన్వీనర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లాలో, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర శాఖ ఆదేశానుసారము మహిళా దినోత్సవ వేడుకల గోడప్రతిని ముఖ్య అతిధిగా పాల్గొన్న గౌరవనీయులు శ్రీమతి స్వప్న రాణి సునీల్ కుమార్ రెడ్డి, కార్యదర్శి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, పెద్దపల్లి జిల్లా మరియు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మరియు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల కార్యాచరణ కమిటీ కన్వీనర్ తూము రవీందర్ పటేల్, తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల కార్యాచరణ కమిటీ చైర్మన్ బొంకూరి శంకర్, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్ రావు, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి లెంకల బ్రహ్మానంద రెడ్డి, కోశాధికారి కే. కరుణాకర్, మహిళా ఉపాధ్యక్షురాలు శ్రీమతి అంజని, ఉపాధ్యక్షులు ఎండీ. సాజిద్ అలీ, సంయుక్త కార్యదర్శి రౌతు ఆలేఖ్య పటేల్, శ్రీమతి కవిత, సిడిపిఓ., మరియు ఇతర శాఖల అధికారులు మరియు మహిళా ఉద్యోగులతో కలిపి ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమం తరువాత మహిళల ఆటల పోటీలను ప్రారంబించారు.ఈ సందర్భంగా శ్రీమతి స్వప్న రాణి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8వ తేదీన నిర్వహించడం మహిళలను గౌరవించుకోవడం మన సాంప్రదాయం. మహిళలందరూ వివిధ రంగాలలో అభివృద్ధి చెందాలని, మహిళల సమస్యలను తీర్చడానికి మనమంతా ముందు ఉండాలని తెలియజేయడం జరిగింది. మరియు శ్రీ తూము రవీందర్ పటేల్, అధ్యక్షులు మాట్లాడుతూ,మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని గ్రామా స్థాయి నుంచి ప్రపంచ స్థాయికి ఎదగాలని,విద్యార్థినిగా, అధికారిణిగా, కుటుంబ పరంగా, రాజకీయ పరంగా, వ్యాపార పరంగా, సామాజికంగా ఎంతో ఎతుకు ఎదగాలని, ప్రపంచ వ్యాప్తంగా వివిధ హొదాలలో ఉంది మంచి పేరు సంపాదించిన మహిళలను ఆదర్శంగా తీసుకోవాలని తెలియచేసారు. మగవారికంటే మహిళలు ఎందులో కూడా తక్కువ కాదని నిరూపించుకోవాలని పిలుపును ఇచ్చారు.

## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 7 :**

కమాన్ పూర్ మండల కేంద్రంలోని దాసరిపల్లె లో బోగే శేఖర్ ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించి శేఖర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శేఖర్ కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. ఆయనవెంట బిఆరెస్ మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్,ఏఎంసీ మాజీ వైస్ చైర్మెన్ గుర్రం లక్ష్మి మల్లు,నీలం శ్రీనివాస్,భూపెల్లి జ్యోతి,ఎలబోయిన రామ్మూర్తి లతో పాటు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయం



**చురకలు విలేకరి, రాయికల్, మార్చి 7 :** ప్రయోగాత్మక పద్ధతిలో విద్యార్థులకు విద్యను అందించి ప్రోత్సహించడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయురాలు రమణి అన్నారు. శుక్రవారం రాయికల్ మండలం భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థులకు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య విస్తృత ఆవర్తన పట్టిక లోని 118 మూలకాల పరీక్ష పోటీలో గెలుపొందిన తాడూరి అన్విత, ధనరేకుల గంగోత్రి,బండి శ్రీవల్లి, మామిడిపెల్లి సరస్వతి,నూకల సాత్విక్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య,ఉపాధ్యాయులు శంకరయ్య, సహభాజ్ హుస్సేన్,సంజయ్ కుమార్, ఖమారుద్దీన్,వేణుగోపాల్,రాజగోపాల్,సురేష్, పుష్పలత,భవాని,సరోజన,శైలజ, వంశీధర్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులకు ఆహ్వానం

**చురకలు విలేకరి, మల్లాపూర్ , మార్చి 7 :** మల్లాపూర్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు మిగిలిన సీట్ల ఎంపికకు ప్రవేశాలకు ఈనెల 10వ తేదీ లోపు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ భూమేష్ శుక్రవారం తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు సంబంధిత ధ్రువీకరణ పత్రలతో ఆన్ లైన్ దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు.

## జడ్పీ సీఈవోను కలసిన పంచాయతీరాజ్ ఉద్యోగులు



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 7 :** జగిత్యాల జడ్పీ సీఈవో గౌతమ్ రెడ్డిని శుక్రవారం జగిత్యాల జిల్లా పంచాయతీరాజ్ ఉద్యోగులు కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పంచాయితీ రాజ్ శాఖలో పని చేస్తున్న జూనియర్ అసిస్టెంట్, టైపిస్టుల సీనియార్టీ జాబితాలో కొత్తగా వచ్చిన వీఆర్వో, వీఆర్ఏ లను చేర్చడంతో గతంలో సీనియర్ గా ఉన్న ఉద్యోగులకు అన్యాయం జరుగుతుందని, సీనియారిటీ ఉద్యోగుల జాబితా సవరణ చేసి తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

## నాణ్యత ప్రమాణాలపై సమీక్ష



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 7 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని సూపరింటెండింగ్ ఇంజనీర్ సర్కిల్ కార్యాలయంలో జిల్లాలోని కాంట్రాక్టర్లతో నాణ్యత ప్రమాణాలపై క్వాలిటీ కంట్రోల్ అధికారి శ్రీనివాస్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పనుల నిర్వహణలో ఎటువంటి నాణ్యత ప్రమాణాలు పాటించక పోయినా ఉపేక్షించమని, తప్పని సరిగా స్టాండర్డ్స్ పాటించాలని సూచించారు. పనులు నిర్వహించేటప్పుడు అనుసరించాల్సిన ప్రమాణాలను సమీక్షించడంతో పాటు, కాంట్రాక్టర్లు తప్పనిసరిగా ప్రమాణాలను పాటిస్తూ, భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్ఈ సాలియా నాయక్, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గించినప్పుడే మార్కెట్లో నిలదొక్కుకుంటాం

**-ఎన్ బలరాం నాయక్ సింగరేణి సి&ఎండి**




చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 7 : పోటీ మార్కెట్లో నిలదొక్కు కోవాలంటే సింగరేణి బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గాల్సిన అవసరం ఉందని.. అలా జరిగితే ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిం చడంతోపాటు మరిన్ని నూతన పథకాలను ప్రారంభించుకోవడానికి అవకాశం ఉంటుందని సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తో జరిగిన 38వ నిర్మాణాత్మక సమావేశంలో ఆయన మాట్లాడారు.సింగరేణి సంస్థ బొగ్గు అమ్మకం ధరలు కోల్ ఇండియా ధరల కన్నా, విదేశీ బొగ్గు ధరతో పోల్చితే ఎక్కువగా ఉంటున్నాయని, కనుక మన బొగ్గుకు క్రమంగా డిమాండ్ తగ్గుతోందని,ఇది చాలా ఆందోళన కరమని పేర్కొన్నారు. భూగర్భనుల్లో ఉత్పత్తి వ్యయం టన్నుకు 12 నుంచి 16 వేల రూపాయలకు చేరుకుంటుం దన్నారు. ఉత్పత్తి ఖర్చు తగ్గించాలంటే ఉద్యోగులు పూర్తి పని గంటలు సద్వినియోగం చేస్తూ యంత్రాలను పూర్తిగా వినియోగించాలన్నారు. గైర్హాజరీలు చేస్తున్న కార్మికులపై తీసుకునే కఠిన చర్యలకు సహకారం అందించాలని, తద్వారా క్రమశిక్షణను పెంచడం సాధ్యమవుతుందన్నారు. నాణ్యత పెంపుదలకు మరింత కృషి జరగాలన్నారు.ఈ అంశాలను సవాళ్లుగా స్వీకరించాలన్నారు. నేడు ప్రపంచం థర్మల్ విద్యుత్ నుండి సోలార్ విద్యుత్తు, ఇతర గ్రీన్ ఎనర్జీ విధానాల వైపు అడుగులు వేస్తోంది కనుక సింగరేణి సంస్థ కూడా తన మనుగడ కోసం సోలార్ విద్యుత్తు, కీలక ఖనిజాల ఉత్పత్తి వంటి వ్యాపార విస్తరణ చర్యలను చేపట్టాల్సి వస్తోందన్నారు. కార్మిక సంఘాలు కంపెనీ ఆర్థిక స్థితిగతులు అర్థం చేసుకొని కార్మికుల్ని చైతన్య పరచాలని. కంపెనీ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు. సమావేశంలో పాల్గొన్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. సింగరేణి అభివృద్ధిలో కార్మికులు కీలకపాత్ర పోషిస్తుంటారని, కంపెనీ అభివృద్ధితోపాటు సంక్షేమానికి కూడా సమ ప్రాధాన్యతనిస్తే సింగరేణికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. గతంలో సింగరేణి సంస్థను కష్టాల నుండి కాపాడడానికి కార్మికులు ఎన్నో త్యాగాలు చేశారని, ఇప్పుడు కూడా కంపెనీని అగ్రస్థానంలో నిలపడానికి కార్మికులు తమ వంతు కృషి చేస్తార న్నారు.అయితే కేవలం కంపెనీ ఉత్పత్తిని మాత్రమే దృష్టిలో పెట్టు కోకుండా కార్మిక సంక్షేమానికి కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్మికులకు సొంత ఇంటి పథకాన్ని రూపొందిం చాలని, కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలని, సింగరేణి ఆధ్వర్యంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించాలని ఆయన కోరారు. గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీ వాసిరెడ్డి సీతారామయ్య పలు సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు.సంస్థ చైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ గుర్తింపు కార్మిక సంఘం ద్వారా వివరించిన సమస్యలపై చర్యలు తీసుకుంటామని, ఆర్థిక పరమైన సమస్యలపై కమిటీలు వేసి చర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాద్ లో సింగరేణి తరఫున ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలన్న ఎమ్మెల్యే శ్రీ కూనంనేని సాంబశివరావు ప్రతిపాదనకు చైర్మన్ సానుకూలంగా స్పందించారు. కార్మికులకు సొంత ఇంటి పథకం సాధ్యాసాధ్యాలపై ఒక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.డైరెక్టర్లు శ్రీ డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్.వి.సూర్యనారాయణ (ఆపరేషన్స్), కొప్పుల వెంకటేశ్వర్లు(పి అండ్ పి), ఈడీ(కోల్ మూమెంట్) ఎస్ డి.ఎం.సుభానీ, జీఎం(పర్సనల్) ఐఆర్, పీఎం శ్రీమతి కవిత నాయుడు, జీఎంలు పాల్గొన్నారు.గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య,జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్ తో పాటు వివిధ ఏరియా నుండి హాజరైన గుర్తింపు కార్మిక సంఘం ప్రతినిధులు అనేక ఉత్పత్తి సంబంధ సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు.

**సంస్థ చైర్మన్ పని విధానానికి ప్రశంసలు**

ఈ సమావేశంలో పాల్గొన్న కార్మిక నాయకులు కొందరు మాట్లాడుతూ.. సంస్థ చైర్మన్ ఎన్. బలరామ్ ఎంతో సాదాసీదాగా కార్మికులతో కలిసిపోయి వారి సమస్యలు తెలుసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. ఆయన ఒక చైర్మన్ గా కంటే కార్మిక నాయకునిగా కార్మికుల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారన్నారు.గతంలో కార్మికులు చైర్మన్ ని కలవడం అనేది ఎంతో అసాధ్యంగా ఉండేదని, అయితే ఎన్.బలరామ్ ను అందరూ కలుసుకునే అవకాశం కలుగుతుందన్నారు. ఆయన నిర్వహించిన చైతన్య యాత్రలో కార్మికులు నుండి అనేక సలహాలను ఆయన స్వయంగా విన్నారని, వీటిని పరిగణనలోకి తీసుకోవాలన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన ఎస్పీగా గీతే మహేష్ సాహెబ్



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 07 : రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన ఎస్పీ గా గీతే మహేష్ సాహెబ్ బదిలీ పై రానున్నారు.ఇప్పటి వరకు సిరిసిల్ల జిల్లా ఎస్ పి గా పనిచేసిన అఖిల్ మహాజన్ అదిలాబాద్ జిల్లా ఎస్ పి గా బదిలీ అయ్యారు.

## ఈనెల 10న నేషనల్ అప్రెంటిస్ మేళ

**-పెద్దపల్లి ఐటిఐ ప్రిన్సిపాల్ బి. వెంకట**




చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 7 : పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐ.టి.ఐ ల నందు ఏ ట్రేడ్ లో అయిన ఐ.టి.ఐ పూర్తి చేసిన అభ్యర్థులకు ఈనెల. 10 తేదీ న, సోమవారం రోజున ఉదయం 09.30 గంటలకు పెద్దపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ. నందు ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటీస్షిప్ మేళా నిర్వహించనున్నట్లు పెద్దపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ ప్రిన్సిపల్/కన్వీనర్ . బుసిరెడ్డి వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఇట్టి మేళాకు తోషిబా , ఎల్ & టి , జాన్సన్ లిఫ్ట్ ఇండియా ,టాటా ఏరోస్పేస్, వరుణ్ మోటార్స్, ఆదర్శ మోటార్స్. రాణే ఇంజిన్ వాల్వ్ ,ఐ. టీ. సి. టెక్నాలజీస్ హైదరాబాద్ మరియు కరీంనగర్ నుండి వివిధ కంపెనీలు వస్తున్నాయి . ఆసక్తి గల అభ్యర్థులు అప్రెంటీస్షిప్ వెబ్సైట్ https://www.apprenticeshipindia.gov.in/ నందు రిజిస్టర్ చేసుకుని సరియైన ధృవ పత్రాలతో (ఎస్ ఎస్ సి , ఐ టి ఐ , బయోడేటా, ఆధార్ కార్డ్, రెండు ఫోటోలు, ఇతర ధృవ పత్రాలతో) పెద్దపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ. లో హాజరు కాగలరు. వివరాల కొరకు ఎన్. మల్లికార్జున స్వామి , ట్రైనింగ్ ఆఫీసర్ & అప్రెంటీస్షిప్ అడ్వైసర్ Mob:9989616132 , జి. శ్రీనివాస్, ట్రైనింగ్ ఆఫీసర్, Mob:9703113881 ను సంప్రదించగలరు.

# సెమి ఫైనల్‌కు చేరిన వాగ్దేవి వరంగల్ క్రికెట్ జట్టు



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 7 : మంథని(రామగిరి మండలం సెంటినరీ కాలనీ) జెఎన్టియు ఇంజనీరింగ్ మొక్కగుండం విశ్వేశ్వరయ్య క్రీడామైదానంలో జరుగుతున్న బి జోన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్లో వరంగల్ చెందిన వాగ్దేవి (జెఎన్టియు) ఇంజనీరింగ్ కళాశాల గ్రూప్ బి విజేతగా నిలిచి సెమీఫైనల్లు అర్హత సాధించింది. ఆడిన రెండు మ్యాచ్లోను గెలిచి సెమీఫైనల్లు చేరుకుంది. ఉదయం జరిగిన మ్యాచ్లో వరంగల్ కు చెందిన వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల కరీంనగర్కు చెందిన వాగేశ్వరీపై సునాయసంగా గెలిచింది. వాగ్దేవి 128 పరుగులు చేసింది. కోట్టె రాకేశ్ 34, బందారు అభినయ్ 30 పరుగులు చేయగా వినయ్ రెండు వికెట్లు తీశారు. వాగేశ్వరీ కేవలం 51 పరుగులు చేసి ఓటమి పాలయింది. కళ్యాణ్ 4, అభినయ్ 3 వికెట్లు తీశారు. వాగ్దేవికి చెందిన అభినయ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్గా ఎంపికయ్యాడు. రెండవ మ్యాచ్లో వాగేశ్వరీని హుజురాబాద్ కిట్స్ ఓడించింది. మొదట బ్యాటింగ్ చేసిన కిట్స్ 7 వికెట్లకు 163 పరుగులు చేసింది. కె రాంచరణ్ 40, సాయి 38 పరుగులు చేయగా ఫర్హాన్ 2 వికెట్లు తీశారు. అనంతరం వాగేశ్వరి 131 పరుగులే చేసింది. సాయి 3, వంశీ 2 వికెట్లు తీశారు. సాయి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపికయ్యారు. మధ్యాహ్నం జరిగిన మరో మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన కిట్స్ కేవలం 66 పరుగులే చేసింది. సాయి 25 పరుగులు చేయగా అజల్రెడ్డి 4, అభినయ్ 3, కళ్యాణ్ 3 వికెట్లు తీశారు. అనంతరం వాగ్దేవి 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. రాకేశ్ 30 పరుగులు చేయగా వంశీ రెండు వికెట్లు తీశాడు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్గా అజయ్ రెడ్డి ఎంపికయ్యాడు. బహుమతి ప్రదానానికి రామగిరి ఎస్ఐ చంద్రకుమార్ హాజరై బహుమతులు అందించారు. ప్రతి విద్యార్థి నిత్యం ఏదో ఒక ఆటను ఆడాలన్నారు. దీంతో శారీరకంగానే కాకుండా మానసికంగా దృఢంగా ఉంటారన్నారు. క్రమశిక్షణ అలవరుతుందన్నారు. ముఖ్యంగా పోటీతత్వం ఏర్పడి భవిష్యత్తులో రాణించడానికి అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ పింగిళి కృష్ణారెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

### మహాలక్ష్మి పథకంతో

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మహిళలకు గౌరవం

**-శుభాకాంక్షలు తెలిపిన మంత్రి శ్రీధర్ బాబు**



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 7 : మహిళా మండల అందరికీ ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలియజేశారు.తెలంగాణ ఐటి పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మహిళా నేను లోకం లేదని, మహిళ లేనిదే సృష్టి మనుగడ లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మహిళలను గౌరవించిందని ఆయన వివరించారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా మహిళల అభివృద్ధికి తోడ్పడలేదని ఆయన తెలిపారు. గత ప్రభుత్వాలు మహిళల అభివృద్ధిని పూర్తిగా విస్మరించాయని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతి ఆడబిడ్డను గౌరవిస్తూ ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం అందించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆడబిడ్డలు అన్ని రంగాల్లో రాణిస్తూ జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలని ఆయన ఆశించారు. మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు సిద్ధంగా ఉందని ఆయన సూచించారు. ఇందిరా శక్తి ద్వారా మహిళల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నట్లు అయిన తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధించగలరని, మహిళలు జీవితంలో లక్ష్యం ఏర్పరచుకొని, లక్ష్యాన్ని సాధించేందుకు ప్రణాళిక సంసిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు. మహిళల సహనానికి ఏది సాటి రాదని ఆయన తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణమే కాకుండా, ఇందిరా శక్తి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులకు మహిళలను యజమాన్యం చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన తెలిపారు.

# సాగు త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

**-అధికారులను ఆదేశించిన ఎంపీ వంశీకృష్ణ**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 7 :** ఈ వేసవిలో సాగు త్రాగు నీటి ఎద్దడి లేకుండా చూడాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం ఎల్లపల్లి ప్రాజెక్టు ను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సందర్శించారు.ప్రాజెక్టులో నిల్వ ఉన్న నీటిమట్టంతో పాటు ప్రాజెక్ట్ స్థితి గతులను అధికారులను వంశీకృష్ణ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో రైతులకు సాగు,త్రాగు నీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.దివంగత నేత మాజీ కేంద్ర మంత్రి కాకా వెంకట స్వామి అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తో కొట్లాడి ఎల్లంపల్లి ప్రాజెక్టును నిర్మించడం జరిగింది అని పేర్కొన్నారు. కాకా ఆశయాలకు అనుగుణంగా నిర్మించిన ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా ఆయన కలసహకారం అయినందుకు సంతోషంగా ఉంది అన్నారు.కాలేశ్వరం ప్రాజెక్టులో ఉన్న లోపాలను కప్పిపుచ్చేందుకు కేటీఆర్ టిఆర్ఎస్ నాయకులు ఎగతాళిగా మాట్లాడుతున్నారు అని ఆరోపించారు.వేలకోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన కాలేశ్వరం పనికిరాకుండా పోయింది.. ఇప్పుడు ఎల్లంపల్లి ప్రాజెక్టు తెలంగాణకు గుండెకాయల మారింది అన్నారు. ఎల్లంపల్లి నీరే తెలంగాణకు వరప్రదాయిని గా మారిందని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టుతో సంబంధం లేకుండా కాకా ఆశయాలకు అనుగుణంగా నిర్మించిన ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా సాగు తాగునీరు అందించడం జరుగుతుంది అని.ఎంపీ వంశీ కృష్ణ అన్నారు.

# 'అమ్మ' నిలయం... 'అవ్వి'

**- మాతృత్వం అందించడమే ఆమె లక్ష్యం**

**- లక్షకు పైగా మహిళలకు వైద్య సేవలు**

**- ప్రతిష్టాత్మక గ్లోబల్ ఐకాన్ ఎక్సలెన్ అవార్డు అందుకున్న డాక్టర్ హేమ రెడ్డి రఘు చిట్నేని**

**- సంతాన లేమి లేని సమాజ స్థాపనయే వారి లక్ష్యం**

**- మాతృత్వం పొందడం గొప్ప వరం : డాక్టర్ హేమ రెడ్డి రఘు చిట్నేని**





**చురకలు ప్రతినిధి కోరుట్ల మార్చ్, 07 :** ఈ ఆధునిక యుగంలో పిల్లలు కనడం అనేది కత్తి మీద సాము లాంటిది. కాలానికి అనుగుణంగా మారిన పరిస్థితుల వల్లనో, ఆహారపు అలవాట్ల వల్లనో లేదా ఇతర ఏదైనా కారణం చేతనో ఈ రోజుల్లో సంతానం పొందడం అనేది మన అదృష్టం పైనే ఆధారపడి ఉంది. అయితే వీటన్నింటిని పటాపంచలు చేస్తూ ఎన్నో రోజులుగా సంతానం లేని దంపతులకు తమ ప్రత్యేక వైద్యం ద్వారా సంతాన సాఫల్యాన్ని అందిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందారు జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు చిట్నేని హేమ రెడ్డి రఘులు. సుమారు గత ఆర్థిక సంవత్సరాలుగా వైద్యరంగంలో అందులోనూ మహిళలకు ప్రత్యేక వైద్య చికిత్సను అందిస్తూ అరుదైన గుర్తింపును అందం చేసుకున్నారు.

**2000 సంవత్సరంలో వైద్య వృత్తి పూర్తి చేసి...**

జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు చిట్నేని హేమ రఘులది ప్రేమ వివాహం. చిట్నేని హేమ రెడ్డి 2000 సంవత్సరంలో గైనకాలజీ విభాగంలో ఎండీ స్థాయి వైద్య విద్యను పూర్తి చేశారు. 2001లో జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో వైద్యులు చిట్నేని హేమ రెడ్డి రఘు తొలిసారిగా వైద్యరంగంలో అడుగుపెట్టారు. ఆ సమయంలో మెట్ పల్లి పట్టణ కేంద్రంలో నిత్య సాయి ఆసుపత్రిని ఏర్పాటు చేసి వైద్య సేవలను ప్రారంభించారు. అక్కడి నుండి నేటి వరకు స్త్రీల వైద్య విభాగంలో విశేష సేవలను అందించి ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకున్నారు. మెట్ పల్లి పట్టణంలో నిత్యసాయి ఆసుపత్రి ఏర్పాటు తర్వాత అక్కడి నుండి ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడానికి హైదరాబాద్ కు షిఫ్ట్ అయ్యారు. 2019లో హైదరాబాదులోని కొంపల్లిలో 'అవ్వి' ఉమెన్స్ హాస్పిటల్ ను లాంఛనంగా ప్రారంభించారు. అక్కడి నుండి ఇప్పటి వరకు సంతానలేమీ కారణంగా బాధపడుతున్న ఎంతోమంది దంపతులకు సంతాన సాఫల్యాన్ని అందిస్తూ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్నారు. కొంపల్లిలోనే కాకుండా 2022లో కూకట్ పల్లిలో, సుచిత్ర సర్కిల్, ఎల్బీనగర్ ప్రాంతాల్లో మరో మూడు బ్రాంచ్ లను ఏర్పాటు చేసి వైద్య సేవలను మరింత విస్తృతం చేశారు. తమ వద్దకు సంతానం కోసం వచ్చే ప్రతి జంటపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ 99 శాతం సక్సెస్ రేటుతో వైద్య సేవలను అందిస్తూ తెలంగాణ రాష్ట్రంలోనే గుర్తింపు పొందిన మహిళా ఆసుపత్రుల్లో ఒకటిగా పేరు సాధించింది.

**సామాజిక సేవల్లోనూ ముందంజ...**

జగిత్యాల జిల్లా మెట్ పల్లికి చెందిన డాక్టర్ హేమ రెడ్డి రఘు చిట్నేని వైద్య రంగంలోనే కాకుండా సామాజిక సేవల సైతం తమదైన గుర్తింపును సొంతం చేసుకున్నారు. 2004 నుంచి నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ ను ప్రారంభించి నిరుపేద ప్రజలకు అన్ని రకాల సేవలను అందించారు. కష్టంలో ఉన్న ఎవరినైనా సరే వారిని గుర్తించి ట్రస్టు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల ను కొనసాగిస్తూనే ఉన్నారు. అంతేకాకుండా నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విస్తృతంగా ఉచిత వైద్య శిబిరాలను సైతం ఏర్పాటు చేసి వైద్య సేవలను అందించడంతో పాటు మందులను సైతం ఉచితంగా అందించి తమ దయా గుణాన్ని చాటుకుంటున్నారు.వేలమందికి ఉచిత వైద్య సేవలనందించి వారి దృష్టిలో దైవంగా పేరు సంపాదించారు. సుమారు 1000 మందికి పైగా నిరుపేదలకు ఉచితంగా ఆపరేషన్లు సైతం చేసి మందులను పంపిణీ చేయడం విశేషం.

**ప్రతిష్టాత్మక గ్లోబల్ ఐకాన్ ఎక్సలెన్ అవార్డు అందుకున్న డాక్టర్ హేమ రఘు చిట్నేని...**

వైద్య రంగంలో డాక్టర్ హేమ రఘు చిట్నేని అందిస్తున్న సేవలను గుర్తించిన నిర్వాహకులు ప్రతిష్టాత్మక గ్లోబల్ ఐకాన్ ఎక్సలెన్ అవార్డు



2024ను సైతం అందించారు. గత సంవత్సరం దేశ రధాని ఢిల్లీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రతిష్టాత్మక గ్లోబల్ ఐకాన్ ఎక్సలెన్ అవార్డును ప్రముఖ సినీనటి శిల్పా శెట్టి చేతుల మీదుగా డాక్టర్ హేమ రఘు చిట్నేని ఈ అవార్డును అందుకోవడం విశేషం. భవిష్యత్తులో మరిన్ని ప్రతిష్టాత్మకమైన అవార్డులను అందుకోనున్నారు.

**మాతృత్వం పొందడం గొప్ప వరం : డాక్టర్ హేమ రెడ్డి రఘు చిట్నేని..**

పెళ్లయిన ప్రతి జంట కల సంతానాన్ని పొందడం. అందులోనూ మహిళకు మాతృత్వం పొందడం అనేది చాలా గొప్ప వరం. ప్రస్తుతం ఈ ఆధునిక యుగంలో ఆహారపు అలవాట్ల కారణంగా లేదా కుటుంబపరమైన జన్యు సంబంధిత కారణంగా కొంతమంది జంటలకు పిల్లలు కనడం గగనంగా మారింది. వారు ఎన్ని విధాలుగా ప్రయత్నించినప్పటికీ సంతానం పొందలేకపోతున్నారు. అయితే అలాంటివారికి మా ఆస్పత్రిలో ప్రత్యేకమైన విధానం ద్వారా చికిత్సను అందిస్తూ వారికి సంతాన సాఫల్యాన్ని కలిగిస్తున్నాము. ఇప్పటికీ ఎన్నో వేల మందికి మా ఆస్పత్రిలో సంతాన సాఫల్యాన్ని అందించడం జరిగింది. భవిష్యత్తులోనూ ఈ వైద్య సేవలను ఇదేవిధంగా కొనసాగిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడానికి నిరంతరం కృషి చేస్తాము.



# బంజేరుపల్లితండా- బి లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ



**-పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్**

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 7 :** ధర్మపురి నియోజకవర్గం లోని ధర్మారం మండలం బంజేరుపల్లి తండా- బి లో శుక్రవారం ఇందిర మ్మ ఇండ్ల నిర్మాణానికి చేపట్టిన భూమి పూజ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మన్ కుమార్ పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన వెంటనే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందని, అందు లో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పైలెట్ ప్రాజెక్ట్ క్రింద ఎంపికైన భంజేరు పల్లి తండాలో ప్రజాపాలనలో ఎంపికైన లబ్ధిదా రుల ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంది రమ్మ ఇండ్ల మంజూరి బాధ్యత తనదేనని స్పష్టం చేశారు.ఇండ్ల నిర్మాణం విషయంలో ఎలాంటి అవినీతికి తావు లేకుండా విడ తలవారీగా డబ్బులను నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ చేసే విధంగాచర్యలుతీసుకుంటామన్నారు.ఇళ్ల నిర్మాణానికి నీటికో సం బోర్ వెల్ కావాలని లబ్ధిదా రులు కోరగా వెంటనే ఏసిడిపి నిధుల నుండి రెండు రోజుల్లో బోర్వెల్ వేయిస్తానని అడ్లూరి హామీ ఇచ్చారు.ఇప్పటికి రెండు లక్షల రుణ మాఫీ కాని వారికి రుణమాఫీ చేసితీరుతామని, సన్న వడ్ల బోనస్ రైతుల ఖాతా లో జమ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని విప్ అడ్లూరి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకు లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ మహిళా దినోత్సవం




**చురకలు విలేకరి. బీర్ పూర్ మార్చి07 :** జగిత్యాల జిల్లా బీరుపూర్ మండలం లోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా. మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల బీరుపూర్ పాఠశాలలో ఉపాధ్యాయురాలకు, మరియు వంట సిబ్బందికి, స్కావెంజర్ కు ప్రోత్సహించి గౌరవప్రదంగా ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జూపాక సుదర్శన్ మాట్లాడుతూ సమాజంలో మహిళల యొక్క ప్రాధాన్యత గొప్పదనం మహిళల చదువు, బాధ్యతలు అన్ని రంగాలలో విజయం సాధించడం గురించి విద్యార్థులకు అవగాహన చేశారు,అనంతరం స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది,ఇట్టి కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్, ఉపాధ్యాయురాలు ఏం. రమాదేవి, భోగ నాగరాణి ,బి .స్వరూప, బి .లలిత బి. మౌనిక, వంట సిబ్బంది మల్లవ్వ ,లక్ష్మమ్మ మరియు స్కావెంజర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.